పన్ను వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ: కమిషనర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక నగర పంచాయతీ పరిధిలో ఆస్తి, నీటి పన్నుల వసూళ్లపై పురపాలిక యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నులతో పాటు మొండి బకాయిలను వసూలు చేసేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ రెవెన్యూ అధికారి గంగిరెడ్డితో సమావేశమై చర్చించారు. ప్రధానంగా విద్యుత్ శాఖకు చెందిన పలు సబ్‌స్టేషన్ల ద్వారా 2015-2016 ఆర్థిక సంవత్సరం నుండి ఇప్పటి వరకు పేరుకు పోయిన రూ.31,93,309 మొత్తాన్ని వసూలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అయితే దాదాపు ఏడేళ్లుగా నిర్దిష్ట కాల వ్యవధిలో విద్యుత్ శాఖ నుండి పన్నులను వసూలు చేసుకోవడంలో ఇక్కడి పురపాలిక అధికా రులు విఫలం అయ్యారన్న వాదన బలంగా వినిపిస్తోంది. గతంలో ఓ మారు ఈ రెండు శాఖల మధ్య పన్ను బకాయిల వసూళ్లపై వివాదమే చెలరేగింది. ఓదశలో పురపాలిక అధికారులు విద్యుత్ శాఖ కార్యాలయాలకు తాళాలు వేసేందుకు కూడా సాహసించారు. అయినప్పటికీ ఫలితం లేదు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కొరవడింది అనేందుకు ఈ బకాయిలే చక్కటి ఉదాహరణ. అలాకాకుండా గడువు లోపు ఎప్పటికప్పుడు పన్నులను వసూలు చేస్తే పురపాలిక సైతం ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు వీలవుతుంది. ఇదిలా ఉండగా మరోకోణంలో పరిశీలిస్తే ఎర్రగుంట్ల పురపాలిక విద్యుత్ శాఖకు సుమారు రూ.75లక్షల మేర బకాయి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే విద్యుత్ శాఖ కూడా పురపాలికకు సంబంధించిన బకాయిలపై తాత్సారం చేస్తున్నట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ బకాయిలపై కమీషనర్ జగన్నాథ్‌ను వివరణ కోరగా తాము చెల్లించాల్సిన బకాయి మొత్తంలో పురపాలికకు రావాల్సిన బకాయి మొత్తాన్ని జమ చేసుకోవాల్సిందిగా కోరుతున్నప్పటికీ విద్యుత్ అధికారులు ఆ దిశగా స్పందించడం లేదని వివరించారు. ఈ సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ దాశరథి కూడా పాల్గొన్నారు.

వందే భారత్ సరే-మరి కడప- బెంగళూరు రైలు మార్గం మాటేమిటి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: సికింద్రాబాద్ - విశాఖపట్టణం. వంశేభారత్ రైలును సోమవారం. ప్రధానమంత్రి ప్రారంభించడం హర్షణీయమే ఐతే కడప - బెంగళూరు: నూతన రైలు మార్గం మాటేమిటని మీడియా చైర్మన్ డాక్టర్. రెడ్డి తులసిరెడ్డి ప్రశ్నించారు. మంగళవారం వేంపల్లెలో మోడియా సమావేశంలో మాట్లాడుతూ. రాయలసీమ సమగ్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని నాటి కేంద్ర 2006-07 ఆర్థిక సంవత్సరంలో 268 కిలోమీటర్ల పొడవుతో దాదాపు రూ. 30.38 కోట్ల అంచనాలో నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కడప- పెండ్లిమర్రి - రాయచోటి - మదనపల్లి - బెంగళూరు నూతన రైలు మార్గాన్ని మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస్ పాలనలో కడప నుంచి పెండ్లిమర్రి వరకు రూ. 9 కోట్లు ఖర్చుచేసి 21.30 కిలోమీటర్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు విడుదల చేయక పోవడంతో ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయన్నారు. అనేవిధంగా కాంగ్రెస్ పాలనలో మంజూరైన కోటిపల్లి - నరసాపురం బ్రాడ్‌గేజ్ రైలు మార్గం పనులు కూడా బీజేపీ పాలనలో నిలిచిపోయా యి. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో 135. 5 షెడ్యూల్లు ప్రకారం విశాఖ రైల్వేజోన్ ప్రారం భించాల్సి ఉండగా ఎనిమిది సంవత్సరాలైనా ప్రారంభానికి నోచుకోలే దని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా కడప - బెంగళూరు అలాగే కోటిపల్లి - నరసాపూర్ నూతన నా రైలు మార్గాల పైన దృష్టి సారించాలని, అలాగే విశాఖ రైల్వేజన్ ప్రారంభం పైనా దృష్టి కేంద్రీక రించాలని కాంగ్రెస్‌పార్టీ తరుపున తులసిరెడ్డి ప్రధాన మాత్రికి సూచించారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ ఎంతో ఉపయోగకరం

విశాలాంధ్ర-కాశినాయన : వద్దమాను పంచాయతీ వంకమర్రి గ్రామం, గంగన పల్లి గ్రామాలలో ఫ్యామిలీ ఫిజిసియన్ కార్యక్రమం బద్వేల్ రెవిన్యూ డివిజన్ డిప్యూటీ డి యమ్ హెచ్ ఓ డాక్టర్ చంద్ర హాస రెడ్డి ఆధ్వర్యం లో జరిగింది. ఈ కార్యక్రమంలో 5మందిగర్భ వతులు, 6మంది బాలింత లతో పాటు 42మందికి వైద్య సేవలు అందించడం జరిగింది. షుగర్, బీపి, డెంగు మలేరియా, ఆస్తమా, చర్మ వ్యాధులు వున్నవారిని పరీక్ష చేసి మందులు ఇచ్చారు. ఈ కాన్సెప్ట్ లో 14రకాల పరీక్షలు, 67రకాల మందులు అందుబాటులో ఉన్నాయని సిహెచ్ఓలు నరసింహులు, లక్ష్మి ప్రసన్న తెలిపారు. దీర్ఘ కాలికవ్యాధులు, ఆరోగ్య శ్రీ చికిత్సపొందిన వారి వివరాలు రికార్డు చేయడం జరిగింది. దీ ర్ఘ కాలికజబ్బులు, ఆరోగ్య శ్రీ చికిత్స పొందిన వారిని వారి ఇంటి వద్దనే పరీక్ష చేసి మందులు అందించి నట్లు డిప్యూటీ డి యమ్ హెచ్ ఓ డాక్టర్ చంద్రహాస రెడ్డి తెలిపారు. ఫ్యామిలీ ఫిజిసియన్ కార్యక్రమం లో గంగన పల్లి సచివాలయం నందు 25మందికి వైద్య సేవలు అందించి మందులు ఇవ్వడం జరిగిందని సిహెచ్ఓ లక్ష్మి ప్రసన్న తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ రంగలక్ష్మి, అబ్జర్ వర్ రాఘవ రెడ్డి,2న్డ్ ఏ యన్ యమ్ వరమ్మ, సచివాలయం ఏ యన్ యమ్ స్రవంతి, సిహెచ్ఓలు నరసింహులు, లక్ష్మి ప్రసన్న, 104సిబ్బంది పద్మజ, రవి, ఆశా కార్యకర్తలు లక్ష్మిదేవి, సునీత, ఆదిలక్ష్మి, వద్దమాను, సిద్దాయపల్లి, చిన్నాయపల్లి వంకమర్రి, గంగనపల్లి గ్రామాలప్రజలు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నియోజక వర్గంలో తెలుగు దేశం జెండాని రెపరెపలాడించి ప్రజల గుండెల్లో పార్టీని చిరస్థాయిగా నిలబెట్టు పార్టీ పటిష్టత కోసం, పార్టీద్రోహుల పట్ల కఠినంగా వ్యవహరించు నీకు పార్టీ అండగా ఉంటుంది అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అన్నారు. 2024 ఎన్నికల్లో దూసుకుపోయి కడప అసెంబ్లీ సీటును గెలుచుకురా అమీర్‌బాబు అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్ర బాబు నాయుడు మంగళవారం మంగళగిరిలోని ఆయన నివాసంలో వారి పిలుపు మేరకు కడప నియోజకవర్గ తెదేపా ఇంఛార్జిగా అమీర్ బాబుతో ఏకాంతంగా కడప నియోజకవర్గంలో పార్టీ బలాబలాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. కడప నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలను పార్టీలోని నాయకులను, కార్యకర్తలను కలుపుకొని పోయి పార్టీ పటిష్ఠతకు కృషి చేసి కడప ఎమ్మెల్యే సీటును గెలుచుకొని రా నీకు నేను పార్టీ అధినాయకత్వం పూర్తిగా వెన్నంటే ఉంటుందని భరోసా ఇచ్చారన్నారు. కడప నియోజకర్గంలో అధిష్టానం ఆదేశించిన ప్రతి కార్యక్రమాలన్నింటిని ప్రజల్లోకి తీసుకొనిపోతున్నావు. ఇదే విధంగా దూసుకుపోయి. కడప గడ్డ మీద తెలుగుదేశం జెండా ఎగరేయి అని అన్నారు. పార్టీలో అసమ్మతి రేకెత్తించే వారి పట్ల కఠినంగా వ్యవహరించు మృదు స్వభావం పనికిరాదు. పార్టీలో ఉంటూ పార్టీకి ద్రోహం చేసే వారిని పార్టీ హై కమాండ్ దృష్టికి తీసుకు వస్తే అలాంటి వారిని పార్టీ నుండి సస్పెండ్ చేసేందుకైనా వెనుకాడమని నిర్మొహమాటంగా తెలియచేశారు. ఈ విషయంలో పార్టీ ఎల్లప్పుడూ నీకు అండ ఉండి సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాజర్ అలీ పాల్గొన్నారు.

పథకాలు తీసుకుంటూ విమర్శలు చేయడం తగదు: వైసీపీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు పథకాలు తీసుకుంటూ ప్రభుత్వాన్ని విమర్శించడం తగదని కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ చైర్మెన్ ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు ఇదేం ఖర్మ అంటూ 9వ వార్డులోని ఇంటింటికి తిరిగారని ఏ ఒక్క ఇంట్లో అయిన ప్రభుత్వ పథకాలు అందలేదని ఒక్కరన్న తేదేపా వారికి ఫిర్యాదు చేసిన దాఖలాలు లేవన్నారు. జగన్ ప్రభుత్వ హయంలో సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అర్హులు అందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి అన్న, తమ్ముడు, తండ్రికి రైతుభరోసా పథకం తీసుకుంటున్నారని, ప్రభుత్వం అందించే సబ్సిడీ విత్తనాలు, ఎరువులు తీసుకుంటున్నారని తెలిపారు. అలాగే ఇదేం ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎం బాషా కుటుంబానికి విద్యాదీవెన, వసతిదీవెనతో పాటు, రేషన్ కార్డు, హెల్త్‌కార్డు ప్రభుత్వం ద్వారా మంజూరు అయిందన్నారు. టప్పా మహబుబ్ బాషాకు విద్యా దీవెన, వసతిదీవెన, వైఎస్సార్ ఆసరాతో పాటు రుణమాఫి లభించిం దన్నారు. కరీముల్లా అనే వ్యక్తికి అమ్మఒడి, జగనన్నా విద్యాదీవెన, ఇంటి స్థలం, రుణమాఫి పథకాలు లభించాయన్నారు. గోలే అనే వ్యక్తికి అమ్మఒడి పథకం పొందారన్నారు. టీడీపీ వారికి సైతం పథకాలు అందిస్తున్నామని తెలిపారు. పథకాలు పొందుతూ టీడీపీ నాయకులు ఇదేం ఖర్మ కార్యక్రమంలో ప్రభుత్వాన్ని విమర్శలు చేయడం తగదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్నికల ముందు తాయిలాలు ప్రకటించడం కాదని, ప్రతి 6నెలలకు పథకాలు అందిస్తున్న ప్రభుత్వం జగన్ ప్రభుత్వందేనని ఇది ప్రజలు కూడ గమనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కమాల్‌బాష, మన్నేసత్యం పాల్గొన్నారు.

భావన టౌన్‌షిప్ పనులను నిలిపివేయాలి
అఖిలపక్షం నేతల డిమాండ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం చింత కొమ్మదిన్నె మండ లం ఊటుకూరు గ్రామ పొలంలోని మూల వంక వద్ద బుద్ధ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మిస్తున్న భావన టౌన్షిప్ వివాదాస్పద భూముల్లో నిర్మితమవుతుందని, దానిని తక్షణమే నిలుపుదల చేయాలని అఖిలపక్ష నాయకులు కడప ఆర్డీవో ధర్మచంద్రారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నేతలు యస్. రవిశంకర్ రెడ్డి, అవ్వారు మల్లికార్జున, జేవి రమణ, ప్రతాపరెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ ఇచ్చిన హామీ మేరకు తక్షణమే రిపోర్టు తెప్పించాలని ఈరోజు జిల్లా కలెక్టర్‌ని కలిసిన సందర్భంగా కలెక్టర్ ఆర్డీవోని వెళ్లి కలవమని చెప్పారు అని తెలిపారు. ఆ కారణంగా ఆర్డిఓతో సమావేశమయ్యి వివాదాస్పద స్థలాల్లో నిర్మితమవుతున్న భావన టౌన్షిప్ భూమి అంతా కూడా ప్రస్తుతం మీ భూమి పోర్టల్‌లో డిస్ప్యూటీ ల్యాండ్ గా ఉన్న కారణంగా తక్షణమే అక్కడ పనులు నిలుపుదల చేయాలని అఖిలపక్షం విజ్ఞప్తి చేసింది. అంతేకాకుండా మొత్తం వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక త్వరగా ఇవ్వాలని కోరింది. దానికి ఆర్డీవో సానుకూలంగా స్పందించారు అని తెలిపారు. బుకారియా ఎడ్యుకేషనల్ ఎడ్యుకేషనల్ సొసైటీకి ప్రభుత్వం భూమి కేటాయించలేదు. స్పష్టం చేసిన ఆర్డీవో కడప నగరం మూల వంక వద్ద బుకారియా ఎడ్యుకేషనల్ సొసైటీకి ఎటువంటి భూ కేటాయింపులు ప్రభుత్వం చేయలేదని ఆర్డివో స్పష్టం చేశారు. మొత్తం విషయాల పైన సమగ్రమైన నివేదికని ఒకటి రెండు రోజుల్లో కలెక్టర్‌కు ఇస్తానని, ఆ కాపీని అఖిలపక్ష నాయకులకు కూడా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పిపి నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వేపచెట్టు ఔషద గుణాలు సజీవంగా ఉండాలి

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: వేపచెట్టు ఔషద గుణాలు సజీవంగా ఉండాలని స్వతంత్ర శాస్త్రవేత్త రామిశెట్టి శివశంకర్, డిస్ట్రిక్ విజిలెన్సు మానిటరింగ్ సభ్యులు పైడిపల్లి కిశోర్‌లు వెల్లడించారు. ఇటీవల కాలంలో చాలా ప్రాంతాలల్లో వేపచెట్టు నిట్టనిలువునా ఎండుతున్నాయి. వీటి గురించి వారు మాట్లాడుతూ వేపచెట్టుకు ఔషదగుణాలల్లో రారాజుగా పేరుందన్నారు. సూక్ష్మజీవ నాసినిగా అటు మానవజాతికి ఇటు జంతు, వృక్ష జాతికి అనేక విధాలుగా ఉపయోగపడుతుందన్నారు. వాతావరణంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో ఇప్పుడు వేపచెట్టు ప్రమాదస్థాయిని ఎదుర్కొందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. లేత ఆకుల కొమ్మలపై టీ మస్కిటోబగ్ ఫిబ్రవరి, మార్చి నెలల్లో దాదాపు 50 గుడ్లు పెడుతుందన్నారు. దీని నుంచి బయటకు వచ్చిన పరాన్నజీవులు లేత ఆకుల రసాన్ని పీల్చి చెట్టు మృధు కణాలజాలమును తొలిచి రంధ్రాలు చేస్తాయన్నారు. ఇలా దెబ్బతిన్న కణజాలంలో బంక ఏర్పడి ఫీటప్తోరా అనే విలీంద్రం ఆశించి చెట్టు డైబ్యాక్ లేదా రూట్‌రోట్‌కు గురవుతుందన్నారు. తమిళనాడు, ఏపీ, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాకు వ్యాపించిందన్నారు. శాస్త్రవేత్తల పరిశోధనల ప్రకారం సస్యరక్షణ చర్యలు చేపడితే తిరిగి చెట్లు యథాస్థితికి వస్తాయనివారు స్పష్టంచేశారు.

ఆర్థిక సహాయం చేసిన సాయినాథ్ శర్మ

విశాలాంధ్ర - కమలాపురం : అంత్య క్రియల ప్రార్థనలలో ఆర్థిక సహాయం చేసిన సాయినాథ్ శర్మ అనారోగ్యంకు గురైన తన తండ్రీని బ్రతికించు కోవడం కోసం విలేఖరి చాలా కష్ట పడ్డాడని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకుడు తెలుగు నాడు ప్రజా సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ విలేఖరి సేవలను కొనియాడారు. సోమవారం హాస్పిటల్ లో మృతి చెందిన సురేష్ తండ్రి రత్నమయ్య మృత దేహానికి మంగళ వారం ఉదయం సాయినాథ్ శర్మ పూలమాల వేసి ఘనంగా నివాళలర్పించారు. వ్యాధితో బాధపడుతున్న తన తండ్రిని బ్రతికించు కోవడానికి చివరివరకు ఓ విలేఖరి పోరాటం చేసాడన్నారు. ఒకవైపు జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తూ మరో వైపు తండ్రీ ఆరోగ్యం గురించి ఆందోళన చెందే వాడన్నారు. ఆర్థిక ఇబ్బందులు తీవ్రంగా ఉన్నప్పటికి తండ్రి ఆరోగ్యం కాపాడుకోవడం కొసం ఓ విలేఖరి తన తండ్రి చివరి శ్వాస చివరి వరకు శ్రమించాడని కొనియాడారు.. ఈ సందర్భంగా విలేఖరి తండ్రి రత్నమయ్య అంత్య క్రియల ఖర్చులకు 10 వేల ఆర్థిక సహాయం సాయినాథ్ శర్మ అందించారు.

మానవతా సేవా సంస్థ తరపున చీరల పంపిణీ

విశాలాంధ్ర - రాజంపేట: పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాల యంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికు లకు మానవతా సేవా సంస్థ సభ్యు లు తుంగా రమణా రెడ్డి ఆధ్వర్యంలో వారి సోదరుడు తుంగా చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసుల రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతా సేవా సంస్థ వివిధ సేవలు అందిస్తూ ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తుందని పారిశుధ్య కార్మికులను గుర్తించి వారికి సంక్రాంతి కానుకగా చీరలు అందించడం వారి మానవత్వానికి నిదర్శనమని ఇది వరకు కూడా కార్మికులకు కరోనా సమయంలో సేవలు అందించారని కొనియాడారు. అధ్యక్ష కార్యదర్శులు వై. నంద కిషోర్, యు పి రాయుడు, ఛైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డిని రిపబ్లిక్ డే సందర్భంగా కార్మికులకు వారు ధరించే పెట్ కోట్ అందించాలని అనుమతి కోరగా వెంటనే ఆయన అనుమతి ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సంస్థ జిల్లా కార్యదర్శి యస్ అబ్దుల్లా తో పాటు పెద్దలు పోకల ప్రభాకర్, పి సి యస్ మూర్తి, చంద్ర శేఖర్ రెడ్డి, లాయర్ సూరి, గోవిందు బాలకృష్ణ పాల్గొన్నారు.

మార్నింగ్ విజిట్‌లో కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ జి. సూర్య సాయి ప్రవీణ్ చంద్ మార్నింగ్ విసిట్ లో భాగంగా తెల్లవారుజామున 3, 11, 14 డివిజన్స్‌కి సంబంధించిన పారిశుధ్య కార్యక్రమాలను తనిఖీ చేశారు. అందులో భాగంగా వర్కర్స్ యొక్క హాజరు పట్టికలను పరిశీలిం చారు. ప్రతి ఒక్క వర్కర్ తప్పనిసరిగా వారికి కేటాయించిన సమయానికి హాజరు కావాలని ఆదేశించారు. గార్బేజ్ పాయింట్స్ తొలగించే విధంగా చర్యలు చెపట్టాలని శానిటేషన్ సెక్రటరీలకు సూచనలు చేశారు. 3వ డివిజన్ కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డితో కలసి డివిజన్‌లో తనిఖీలు నిర్వహించారు. నిజాం నగర్‌లో బ్లాకేజీ లను గుర్తించి వాటిని మరమ్మతులు చేయంచాలని బహుజన నగర్ మెయిన్ రోడ్డు నందు వాటర్ పైప్ లీకేజీ ని వెంటనే మరమ్మత్తులు చేయించాలని కొత్తగా వేసిన రోడ్డుకు సంబంధించి యమ్ బుక్ రికార్డింగ్ చేయించాలని ఆటోనగర్‌లో రోడ్స్, కాలువలు, కల్వర్ట్ నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అదేవిధంగా స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మించాలని స్కూల్ నందు పిల్లలు నడవడానికి దారిని ఏర్పాటు చేయాలని ఆడుకోడానికి ప్లే ఈక్విప్మెంట్ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

చంద్రబాబును కలిసిన టీడీపీ నేత చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన నవ్యాంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రధాన ప్రతిపక్ష నేత, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను పుంగ నూరు, రొంపిచర్ల నందు మర్యాదపూర్వకంగా ప్రముఖ విద్యావేత్త,రాజంపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు చమర్తి జగన్ రాజు కలిశారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై గళం విప్పాలని, కార్యకర్తలకు అండగా నిలవాలని, పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా చేయాలని చంద్రబాబు తెలియజేసినట్లు చమర్తి జగన్ రాజు తెలిపారు. మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసిన వారిలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కూడా ఉన్నారు.

రమేష్‌కు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - మైదుకూరు : లారీ డైవర్ రమేష్ అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ మానసికంగా కృంగిపోతున్న రమేష్ ఆర్థిక ఇబ్బందిని చూసి మైదుకూరు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి మాచనూరు సుబ్బరాయుడు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆపదలో ఉన్న వ్యక్తిని ఆదుకొని మనో ధైర్యాన్ని నింపారు.అంతేకాకుండా ఆర్థిక సహాయం అందించడం అతనికి మన ధైర్యాన్ని అందించడంతో పాటు మేమున్నాము అనే భావన కలిగించి భరోసాని ఇవ్వడం జరిగింది.

మా కడుపులు కొట్టొద్దు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: సంక్రాంతి పండుగ పర్వదినం సంధర్భంగా మల్లెపల్లె పంచాయతీలోని చెంచయ్యగారిపల్లె గ్రామంలో గ్రామోత్సవం సంధర్భంగా హిజ్రాలతో డ్యాన్స్ కార్యక్రమం చేపట్టారని కొంతమంది వీడియోలు తీసి హిజ్రాలు నగ్నంగా డ్యాన్స్ వేశారని సోషల్ మీడియ ద్వారా ముబైల్‌లలో ప్రచారం చేశారని హిజ్రాలు చెంచయ్యగారిపల్లె గ్రామంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము పొట్ట కూటి కోసమే చిన్న చిన్న కార్యక్రమాలు చేసుకొని జీవనం సాగిస్తున్నామని, మమల్ని రాజకీయాలు చేసి మీడియా ముందుకు తేవద్దని విన్నవించారు. మా కడుపులు కొట్టవద్దు అని విజ్ఞప్తి చేశారు. తమపై ప్రచారాలు చేసిన మేము రోడ్డుఎక్కి ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. గ్రామ మహిళలు వివరణ: గత 12సంవత్సరాల నుండి మా గ్రామంలో ఉత్సాహంగా చేసుకుంటున్నామే కాని హిజ్రాలతో అశ్లీలంగా డ్యాన్స్‌లు చేయించలేదని ఆ గ్రామ మహిళలు వివరణ ఇచ్చారు. తాము కూడ మహిళలమే అని, గ్రామాలు అంతా ఉత్సాహంగా చూశామే కాని అలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని అన్నారు. కొంతమంది గిట్టని వారు మాత్రమే దుష్ప్రచారం చేస్తున్నారని, అవన్ని అవాస్తవాలు అన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: కలెక్టరు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: అభివృద్ధి పనుల నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టరు విజయరామరాజు అధికారులను హెచ్చరించారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో మంగళవారం ఆయన అభివృద్ధి పనులపై సమీక్షిం చారు. ఈ సందర్భంగా పులివెందుల పట్టణంలో చేపట్టిన 19రకాల వివిధ అభివృద్ధి పురోగతిపై ఆయన ఆరా తీశారు. అవి ఎంతశాతం పూర్తయ్యాయంటూ అధికారులను ప్రశ్నించారు. అనంతరం ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పనులలో నాణ్యతాలోపం లేకుండా అధికారులు పర్యవేక్షణ ఉండాలన్నారు. పనుల పురోభివృద్ధిని కలెక్టరుకు అధికారులు వివరించారు. నిర్దేశిత గడుపులోపు పనుల నిర్మాణం పూర్తయ్యేలా మరింత వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఆర్డీవో వెంకటేసు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మిథున్ రెడ్డి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి కనుమ పండుగ రోజున రాయచోటిలో జరిగిన పెను ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడడంతో మంగళవారం రాజంపేటలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి స్వగృహంలో వేద పండితుల చేత ప్రత్యేక పూజలు చేయించారు. ఎంపీ మిథున్ రెడ్డికి ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు పి.సి. యోగేశ్వ ర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం వైసిపి నాయకులు ఎంపీ మిథున్ రెడ్డిని, ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డిని, యోగేశ్వర్ రెడ్డిని గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు ఫేస్ -2 పనులను సకాలంలో పూర్తి చేయాలి: జేసీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా.. మనబడి "నాడు నేడు" పనులను సకాలంలో పూర్తి చేయాలని జేసి సి.ఎం. సాయికాంత్ వర్మ సంబంధిత అధికారుల ను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సభాభవన్‌లో మనబడి "నాడు నేడు" ఫేస్-2 పనుల పురోగతిపై విద్యాశాఖ, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఇంజనీరింగ్ అధికారులతో జేసీ సాయికాంత్ వర్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ మనబడి నాడు నేడు రెండవ దశలో భాగంగా జిల్లాలో 40శాతం పైగా పాఠశాలల్లో మంజూరైన టాయిలెట్లు, ఎలెక్ట్రికల్, కాంపౌండ్ వాల్, అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్స్, మేజర్, మైనర్ రిపేర్లు మొదలైన అరురకాల అభివృద్ధి పనులను సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఫోటో కాప్చర్స్ తీసి వారంలోపు పంపించాలన్నారు. రూ.288 కోట్లతో జిల్లా వ్యాప్తంగా 998 పాఠశాల లు, 9 జూనియర్ కాలేజీలలో చేపట్టిన పనులు నాణ్యతలో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నిర్వహణలో నాణ్యతా లోపాలు వుంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. మనబడి నాడు నేడు ఫేస్-1లో వైఎస్ఆర్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి మూడు స్థానాల్లో నిలవగా ప్రస్తుతం జరుగుతున్న ఫేస్- 2 పనుల్లో కూడా మొదటి స్థానంలో నిలపాల న్నారు. దీనికి సంబంధించి ప్రతివారం విద్యాశాఖ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించడం జరుగుతుందన్నారు. ప్రతి సమావేశానికి టార్గెట్ లో వెనుకబడిన 15 మండలాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కూడా హాజరవ్వాలన్నారు.సమగ్ర శిక్ష పిడి అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు ఎక్స్పెండేచర్, సెంట్రలీ ప్రొక్యూర్మెంట్ మెటీరియల్స్, ఎలక్ట్రికల్ సామాగ్రి, శానిటరీ వేర్‌కు సంబంధించిన ఇన్ వాయిస్‌లు, బిల్లులను ఎస్టీఎంఎస్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా విద్యా శాఖ అధికారి చెప్పలి దేవరాజు, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. శ్రీనివాసుల రెడ్డి, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ ఈఈ కరుణాకర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, మండల ఇంజనీర్లు, మండల విద్యాశాఖ అధికారులుసిబ్బంది పాల్గొన్నారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు, టీటీడీ మాజీ మెంబర్ సుగవాసి ప్రసాద్ బాబు జన్మదినం సందర్భంగా నేడు మెగా రక్తదాన శిబిరంతో పాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు సుగవాసి అభిమానులు తెలిపారు. 40 సంవత్సరాల నుంచి అధికారంతో సంబంధం లేకుండా పదవి ఉన్నా లేకున్నా నిత్యం ప్రజాసేవే ధ్యేయంగా రాయచోటి నియోజకవర్గ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉన్న ప్రజా నాయకులు, మాజీ ఎంపీ, మాజీ ఎంఎల్ఏ సుగవాసి పాలకొండ్రాయుడు రెండవ కుమారు డు, తండ్రికి తగ్గ తనయుడు రాయచోటిలో కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా అలాగే రాయచోటి నియోజకవర్గంలో యువత చేసే ఏ మంచి కార్యక్రమాలైనా, క్రీడలైనా యువతను ప్రోత్సహించడలో ముందు అడుగు తప్ప వెనుకడుగు వేయని, మాజీ టీటీడీ మెంబర్ సుగవాసి ప్రసా ద్ బాబు జన్మదినం సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

వంటచెరుకు కరువాయే - గ్యాస్ ధరలు బరువాయే..

విశాలాంధ్ర-తొండూరు: ఒక వైపు వంట చెరుకు (కట్టెలు) కరువయ్యాయి మరో వైపు వంట గ్యాస్ సిలెండురు ధరలు బరువయ్యాయి. దీంతో పేదలు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రస్తుతం వంట గ్యాస్ సిలెండరు ధర రూ.1100లు పలుకుతున్నట్లు గ్యాస్ వినియోగదారులు ఆరోపిస్తున్నారు. కేంద్రంలో అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం పలుమార్లు వంట గ్యాస్ ధరలను పెంచుతూ వచ్చింది. బీజేపీ అధికారం చేపట్టక ముందు వంట గ్యాస్ సిలెండరు ధర రూ.700లు ఉండేదని వినియోగదారులు చెబుతున్నారు. ఈ ఎనిమిదన్నరేళ్లలోనే రూ.1150లకు పెరిగిపోవడంతో సామాన్యులు, పేదలు, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెంచిన వంట గ్యాస్ ధరలు పెంచాలని విపక్షాలు అనేక మార్లు నిరసన ర్యాలీలు, ఉద్యమాలు చేసినప్పటికీ బీజేపీ ప్రభుత్వం ఒకింత ఆలోచింపకపోవడం దుర్మార్గమని సామాన్యులు గగ్గోలు పెడుతున్నారు. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాలు మొదలుకుని పట్నం వరకు చాలా మంది కట్టెలపొయ్యినే వాడుతూ వచ్చారు. గ్రామీణ ప్రాంతాలు వంద శాతం కట్టెలపొయ్యిపైనే ఆధారపడ్డారు. కాలక్రమేణా ప్రభుత్వాలలలో మార్పు వచ్చింది. కాలుష్య నియంత్రణ పేరిట వంట గ్యాస్‌ను వినియోగంలోకి తీసుకొచ్చారు. దీపం వంటి పథకాలు అమలు చేసి వంట గ్యాస్‌ను అలవరచుకునేలా ప్రభుత్వాలు పాలన సాగించాయి. 2014 తర్వాత జరిగిన ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టింది. అలాగే రాష్ట్రంలో టీడీపీ అధికారం చేపట్టింది. అధికారంలోకి వచ్చిన వెంటనే నిత్యావసరాల ధరలతో పాటు పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలపై పెంపుపై దృష్టి సారించారు.

ఈ క్రమంలో అనేక మార్లు వివిధ కారణాలను సాకుగా చూపిస్తూ వంట గ్యాస్ ధరలను బీజేపీ ప్రభుత్వం పెంచుతూ వచ్చింది. వీటిని తగ్గించాలంటూ విపక్షపార్టీలు చేసి సకల ప్రయత్నాలు ఫలించలేదు. తాను పట్టిన మూడేకాళ్లు అన్న చందంగా విపక్షాల ఆందోళనకు కనీసం ఒక మెట్టుకూడా కేంద్రం ప్రభుత్వం దిగిరాలేదు. 2019 ఎన్నికల్లో రెండోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ వంట గ్యాస్ సిలెండరు ధరల తగ్గింపు విషయం ప్రస్తావనే లేదు. పెరిగిందేకాని తగ్గకపోవడం పట్ల వినియోగదారులు వాపోతున్నారు. ఇక మున్ముందు వంట గ్యాస్ సిలెండరు ధరలు మరింత ప్రియమవుతాయోనన్న ఆందోళన పేదలు వెంటాడుతోంది. ఇప్పటికైనా కేంద్రం స్పందించి వినియోగదారులకు అందుబాటులో ఉండేలా వంట గ్యాస్ సిలెండరు ధరలు తగ్గించాలని ప్రజలు కోరుతున్నారు. ఆ దిశగా ప్రజాప్రతినిధులు, రాజకీయపార్టీలు, అధికారులు చొరవ చూపాలని వారు కోరుతున్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



బుగ్గవంకపై వంతెనలు నిర్మాణమే ప్రధాన లక్ష్యం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని షామీరియా మసీదు- పాత లా కాలేజీ వద్ద ఉన్న రెండు ప్రధాన వంతెనలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునర్ నిర్మించాలని డిమాండ్ చేస్తూ కడప బుగ్గ వంక వంతెనల సాధన కమిటీ ఏర్పాటు అయింది. కడప ప్రెస్ క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో కమిటీ కో కన్వీనర్ పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ సదరు కమిటీ వివరాలను వెల్లడించారు.కమిటీ కన్వీనర్‌గా ఎస్. హబీబ్, కో కన్వీనర్లుగా పార్టీలు, ప్రజాసంఘాల నాయకులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఎస్ఆర్‌సి జిల్లా జేఏసీ కన్వీనర్ బాబుభాయ్, తెలుగుదేశం పార్టీ తరఫున అమీర్‌బాబు, హరిప్రసాద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీఖాన్, సిపిఎం నగర కార్యదర్శి రామ మోహన్, సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ, ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి, జనసేన నాయకుడు గౌస్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గుర్రప్ప, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు శ్రీనివాసులు, లోక్‌సత్తా నాయకుడు కృష్ణయ్య, ఎస్‌డిపిఐ నాయకుడు జహీరుద్దీన్ కో కన్వీనర్లుగా నియమించినట్లు వెల్లడించారు. అలాగే కార్యదర్శిగా గఫార్, హబీబ్ ఖాన్, మక్బూల్ బాషా, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి షేక్ జియావుద్దీన్, తెలుగుదేశం పార్టీ 44వ డివిజన్ ఇంచార్జ్ పఠాన్ ఖాజా పీర్, దస్తగీర్లను నియమించినట్లు తెలిపారు ఈ కమిటీ దశలవారీగా వంతెనల సాధనకు ఉద్యమాన్ని నిర్మించి ప్రజలు నాయకులు అందరిని భాగస్వాములుగా చేసుకొని పనిచేస్తుందని వివరించారు. ఈ సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దిలేటి, కమిటీ కో కన్వీనర్లు బాబు భాయ్, మహమ్మద్ అలీ ఖాన్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలి

జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని ఫిబ్రవరి 6న ఆందోళన
22న విజయవాడలో మహాధర్నా: సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన నవరత్నాల్లో భాగంగా రాష్ట్రంలో అందరికీ ఇల్లు జగనన్న కాలనీలలో నిర్మాణానికి అవసరమైన కరెంటు, నీళ్ళు,మౌలిక సదుపాయాలను ఏమాత్రం కల్పించలేదని అందు వలన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జగనన్న కాలనీలలో ఇంటి నిర్మాణానికి ఇచ్చే 1.80 లక్షల రూపాయలను 5 లక్షలకు పెంచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బాధితుల పక్షాన సిపిఐ పోరుబాటలో భాగంగా చింతకొమ్మదిన్నె మండలంలోని కొప్పర్తి జగనన్న కాలనీలోని సిపిఐ ప్రతినిధి బృందం కలియతిరిగి లబ్ధిదారులతో స్థానిక సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గాలిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ రెండు మాసాల దశల వారి పోరాటానికి శ్రీకారం చుట్టిందని ఈ పోరాటంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సీఎం జగన్ ఎన్నికల ముందు ప్రకటించిన నవరత్నాల్లో భాగంగా అందరికీ ఇల్లు అన్న నినాదంతో 2019 జులై 1 రాష్ట్రంలో 924 జగనన్న కాలనీలు నాలుగేళ్లలో 27 లక్షల ఇళ్ళు నిర్మించి ఇస్తామన్న జగన్మోహన్ రెడ్డి మొదటి విడతగా 2019 ఆగస్టు 26న 15,3810 లను పూర్తి చేయడంలో ఘోరంగా విఫలమైందని రాష్ట్రంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పట్టణం గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు మంజూరు చేసినప్పటికీ కాలనీలలో మౌలిక వసతులు కల్పించడంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలుఏమాత్రం సరిపోవటం లేదని దానికి తోడుగా లక్షల రూపాయలు లబ్ధిదారులు వడ్డీలకు తెచ్చుకోవాల్సిన పరిస్థితి వస్తుందని అందుకు ఐదు రూపాయలు పది రూపాయలు వడ్డీకి వందకు చెల్లిస్తూ లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇంటి స్థలం కేవలం 437 చదరపు అడుగులలో ఇల్లు నిర్మాణం చేపట్టినప్పటికీ అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకం లేకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదవాడి సొంత ఇంటి కల కలగానే మిగిలిపోతుందని ఇప్పటికైనా సీఎం జగన్ పునరాలోచించి ఇంటికి నిర్మాణానికి ఇచ్చే వ్యయం మొత్తాన్ని 5లక్షలగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో నేటి నుండి ఫిబ్రవరి 22 వరకు దశల వారి పోరాటానికి శ్రీకారం చుట్టారని ఈ పోరాటంలో జగనన్న కాలనీ లబ్ధిదారులు విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. జనవరి 17 నుండి 30 వరకు లబ్ధిదారుల సంతకాల సేకరణ 3న లబ్ధిదారులతో మండలాల్లో, నియోజకవర్గ జిల్లా కేంద్రాల్లో బాధితులతో వినతి పత్రాలు సమర్పణ, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి ఫిబ్రవరి 6న కలెక్టరేట్ వద్ద ఆందోళన లతోపాటు అంతిమంగా ఫిబ్రవరి 22వ తేదీన విజయవాడ నగరంలో మహా ధర్నాకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీ లబ్ధిదారులు వేలాదిగా పాల్గొనాల్సిన అవసరం ఉందని పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.చంద్రశేఖర్, గుంటి వేణుగోపాల్,నగర సహాయ కార్యదర్శి కేసి బాదుల్లా, దళిత కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కే మునయ్య ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు సావంత్ సుధాకర్, నానేపాటి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే. లింగన్న, నాయకులు హుస్సేన్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

అంజన్నకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో వెలసిన వీరాంజనేయస్వామి వారికి మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ గారి వ్యక్తిగత కార్యదర్శి లక్ష్మీకాంత రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ప్రధాన ఉప ప్రధాన అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి ప్రత్యేక తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం అందజేసి, వేద ఆశీర్వచనం చేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, ఛైర్మన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్ తెలియజేశారు.

ఆర్‌జెడి ప్రతాప్‌రెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర-పులివెందుల: కడప రీజినల్ జాయింట్ డైరెక్టరుగా బాధ్యతలు చేపట్టిన బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డికి ఘన సన్మానం లభించింది. ఆ మేరకు కడప, అన్నమయ్య జిల్లాల వైఎస్సార్ టీఎఫ్ నాయకులు దుశ్శాలుంతో సత్కరించారు. బాధ్యతలు స్వీకరించిన ప్రతాప్‌రెడ్డిని మర్యాదపూర్వకంగానే కలిసి సత్కరించాలమని వైఎస్సార్ టీఎఫ్ నాయకులు ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో రాయచోటి డీఈఓ రాఘవరెడ్డి, వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర నాయకులు సికె వెంకటనాథ్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, రమేష్‌బాబు, కడప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రెడ్డెప్పరెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు శివశంకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పవన్, జగన్ మోహన్‌రెడ్డి, రాంజనేయరెడ్డిలు పాల్గొన్నారు.

ఈ క్రాప్ పంట నమోదు పరిశీలన

విశాలాంధ్ర-లింగాల: లింగాలలో రబీ సీజన్ దిశగా సాగు చేసిన పంటలకు సంబంధించిన ఈ క్రాప్ నమోదును మంగళవారం వ్యవసాయాధికారి రమేష్, ఆర్‌బికె సిబ్బందిలు కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు వారి పంటలను తప్పనిసరిగా ఈ క్రాప్ చేయించుకోవాలన్నారు. ఈ క్రాప్ పూర్తయిన తర్వాత ఈకేవైసీ కూడా తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఈ క్రాప్ ఈకేవైసీ చేయించుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ రాయితీలు, పంటల బీమా తదితర పథకాలు వర్తిస్తాయన్నారు. కార్యక్రమంలో వీఆర్వో ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

విశాలాంధ్ర-అట్లూరు : వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు ఇన్సూరెన్స్, ఆర్‌సి తప్పక తమ వద్ద ఉంచుకోవాలని ఎస్ఐ కెసి రాజు వాహన దారులకు సూచించారు. మంగళ వారం వాహనాల తనిఖీ కార్యక్రమంలో భాగంగా అట్లూరు క్రాస్‌రోడ్డు ఫారెస్టు చెక్‌పోస్టు సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహించి సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు. ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలన్నారు. ప్రతి వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి ప్రయాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ సుధాకర్ పాల్గొన్నారు.

ఘనంగా కల్లూరి చెన్న కృష్ణారెడ్డి 30 వర్ధంతి

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : నాటి ఉద్యమకారుల అడుగు జాడల్లో నేటి కార్యకర్త లు నడుచుకోవాలని, ముందుగా తిరుపతి రెడ్డి నగర్‌లో సిపిఐ సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్, పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా కార్యదర్శి జకరయ్యలు 30 వర్ధంతి సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లూరి చెన్న కృష్ణారెడ్డి, ఒక మారుమూల ప్రాంతం ఎర్రసాల గ్రామంలో జన్మించి, సిపిఐ పార్టీలో కష్టపడి పని చేసిన వ్యక్తి కృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, శాఖ కార్యదర్శి వెంకటేశ్వర్లు, బెల్లం బాషా, పిరయ్య, శ్రీనివాసులు, చాంద్ భాషా, ఓబులేసు, శ్రీను,, రామసుబ్బయ్య, వెంకటేష్, షాహిదా, ఇమాంబి పాల్గొన్నారు.

కొండెక్కిన మాంసం ధరలు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణంలో మాంసం ధరలు కొండెక్కాయి. అవి కూడా నాణ్యమైనవా అని ప్రశ్నిస్తే కల్తీ అంటూ పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పార్నరోజున మాంసం ధరలు అమాంతం పెంచారు. కిలో రూ.750చొప్పున వ్యాపారులు విక్రయాలు కొనసాగించారు. పొరుగు మండలాలల్లో కిలో రూ.550ల నుంచి రూ.600లకు విక్రయించగా పట్టణంలో మాత్రం వాటి ధరలు నింగినితాకాయి. పెరిగిన ధరలు పేద, మధ్య, సామాన్య ప్రజలకు రుచింపలేదు. పార్న సాకుతో కొంత మంది అనాగ్యకరంగా ఉన్న మూగజీవాల మాంసాన్ని విక్రయించారు. సాధారంగా మూగజీవాలు ఆరోగ్యకరంగా ఉండే వాటినే విక్రయించాల్సి ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవి ఆరోగ్యంగా ఉన్నట్లు సంబంధిత అధికారుల నుంచి ధ్రువీకరణ పత్రాలు పొందాల్సి ఉంది. కానీ ఇక్కడ మాత్రం ప్రభుత్వ నిబంధనలు వ్యాపారులు తుంగలో తొక్కారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యమంత్రి ఇలాఖాలోనే కల్తీ మాంసం విక్రయాలు సాగిస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారా అంటూ పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆమామ్యాలు అందడటం తోనే సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించారనే విమర్శలు లేకపోలేదు. కల్తీమాంసం తినడం వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడతారనే విషయం అధికారులకు తెలియనదికాదు. మొత్తంమీద ఒక వైపు నాటుతుకాలు మరోవైపు కల్తీ మాంసం విక్రయాలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్ముందు ఇలాంటి సంఘటలు చోటు చేసుకోకుండా నాణ్యమైన మాంసం విక్రయాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఏపుగా పెరిగిన కొమ్మలు కొట్టించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లోని చెట్లు అడ్డదిడ్డంగా విద్యుత్ తీగలు మించి ఎత్తు పెరిగి ఎన్టీఆర్ విగ్రహం కనపడని స్థితికి చేరుకొని సర్కిల్ ఆహ్లాదం కోల్పోయిందని, వెంటనే చెట్ల ఎత్తు,అడ్డదిడ్డంగా పెరిగిన కొమ్మలను తొలగించి సర్కిల్ ఆహ్లాదకరాన్ని ప్రజలకు అందించాలని మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ ఏఓకు టీడీపీ నగర ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నాదెళ్ల దస్తగిరి, బీసీ సెల్ నగర అధ్యక్షుడు మల్లికార్జున, మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు ఇమ్రాన్, ఎస్సి సెల్ అధ్యక్షుడు ఓబులేసు నగర 5,39,47 డివిజన్ ఇన్చార్జులు బండి జయశేఖర్, గౌస్‌పీర్, జనార్దన్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాస్త్రవేత్తకు ఘన సన్మానం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ గోశెట్టి నారాయణ మనవడు మాచనూరు రాఘవయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి కుమారుడు డాక్టర్ మాచనూరు రవితేజ ఐసిఏఆర్ సెంట్రల్ గవర్నమెంట్ లో వ్యవసాయ శాస్త్రవేత్తగా సైంటిస్ట్ ఎంపిక అయిన సందర్భంగా మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, మైదుకూరు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇంచార్జి మాచనూరు సుబ్బరాయుడు, సాఫ్ట్ వేర్ కంపెనీ అధినేత మాచనూరు సాగర్, మాజీ మండల ఉపాధ్యక్షులు మాచనూరు సుబ్రహ్మణ్యం మాచనూరు వంశస్థులు దాదాపు 60 మంది బంధువులతో, పూలమాలలతో, శాలువాలతో స్వీట్స్ బుకేలతో, ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చంద్ర మాట్లాడుతూ వ్యవసాయ శాస్త్రవేత్తగా సైంటిస్ట్ గా ఎంపికైన డాక్టర్ రవితేజ ఆచార్య యన్‌జి రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీలో వెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో బియస్సి అగ్రికల్చర్ చదివి డిస్టిన్క్షన్ సాధించారని తరువాత యంయస్సి లో ఆల్ ఇండియాలో ప్రవేశం పరీక్షలో 14 వ ర్యాంక్ సాధించి ఢిల్లీలోని ఐ ఏ ఆర్ ఐ లో సీటు సాధించి అగ్రికల్చర్ యంయస్సి లో గోల్డ్ మెడల్ సాధించి, తరువాత అగ్రికల్చర్ పిహెచ్‌డిలో ప్రవేశానికి వ్రాసిన పరీక్షలలో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించి ఢిల్లీలో అదే యూనివర్సిటీలో పిహెచ్‌డి సాధించారని, తరువాత ఆల్ ఇండియా లెవెల్‌లో జరిగిన వ్యవసాయ శాస్త్రవేత్తల పోటీ పరీక్షలో జాతీయ స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించి వ్యవసాయ శాస్త్రవేత్తగా సైంటిస్ట్ ఎంపిక అయినందువలన మైదుకూరు ప్రాంతానికి, అలాగే కడప జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తెచ్చారని వారు కొనియాడారు. డాక్టర్ రవితేజ ఇంకా ఉన్నత స్థాయిలోకి రావాలని వారు ఆకాంక్షించారు. డాక్టర్ రవితేజ కు సైంటిస్ట్ గా ఎంపికైనందుకు ఆయన బంధువులు, సహచరులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఆనందం వ్యక్తం చేశారని, మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సబ్ ట్రెజరీ ఆఫీసర్ మాచనూరు పుల్లయ్య, డ్రిల్లు మాస్టర్ గాలి వెంకటసుబ్బయ్య,డాక్టర్ రవితేజ తల్లిదండ్రులు సోదరులు పాల్గొన్నారు.

ముగిసిన సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: స్థానిక శిల్పారామంలో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా ముగిశా యి. పరిపాలనాధికారి సుధాకర్ పర్యవేక్షణంలో జరిగిన ఈ కార్యక్రమాలకు బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురు ప్రసాద్, ప్రముఖ పారిశ్రామిక వేత్త ప్రసాద్ కోలా, సిఎంపి క్లాత్ మర్చంట్ యజమాని పద్మనాభంలు సహకారం అందించారు. అత్తమామ సంక్రాంతి పండుగకు వచ్చిన సుమారు 8 మంది అల్లుల్లు వస్త్రదారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇక గంగిరెద్దు విన్యాసాలు సందర్శకులను అబ్బుర పరచాయి. ఇక హుషారెత్తించే పాటలతో చిన్నారుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను రంజింప జేశాయి. ప్రేక్షకులు చప్పట్లతో శిల్పారామం మార్మోగింది. రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన శ్రీరాజా కళా నిలయం చిన్నారులకు క్లాత్‌మర్చంట్ యజమాని పద్మనాభయ్య అందజేసిన బహుమతులను ముఖ్య అతిధిగా హాజరైన పట్టణ ఎస్ఐ హుస్సేన్, బలిజ సంఘం అధ్యక్షులు గురు ప్రసాద్, శిల్పారామం పరిపాలనాధికారి సుధాకర్, డాన్స్ మాస్టర్ రాజా, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజుల చేతులమీదుగా మెమెంటోలు అందజేశారు.ఈవెంట్ ఆర్గనైజర్ తుంపెర రామాంజనేయులు, డాన్స్ మాస్టర్ రాజా, చెన్నయ్య, మహేష్, బాల, ప్రసాద్, మురళి, రాజు, బాదుల్ల తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు అన్నదానం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని నడిఊరుకు చెందిన దివంగత విశ్రాంత ఉపాధ్యాయులు ఆదిటోయిన తిమ్మయ్య జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు మంగళవారం ఇక్కడి కరుణ నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదానం చేశారు. తిమ్మయ్య స్థానికంగా ఉంటూ అందరికీ సుపరిచితులే. ఆయన కుమారుడు గోపి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న విషయం అందరికీ విదితమే. తన తండ్రి మూడవ వర్ధంతిని పురస్కరించుకొని గోపి కుటుంబ సభ్యులతో కలిసి నిరాశ్రయులకు రుచికరమైన విందు భోజనం ఏర్పాటు చేయడం విశేషం. సమాజంలోని ప్రతి ఒక్కరు అనాధలు, నిరాశ్రయుల పట్ల సేవాభావంతో వ్యవహరించినప్పుడే మానవత్వానికి ప్రతీకలుగా నిలుస్తారని చెప్పవచ్చు. ఈ సందర్భంగా నిరాశ్రయులు దివంగత విశ్రాంత ఉపాధ్యాయులు తిమ్మయ్య ఆత్మకు భగవంతుని సన్నిధిలో శాంతి చేకూరాలని ప్రార్థించారు. కాగా ఈ కార్యక్రమంలో గోపి తల్లి రామలక్షుమ్మతో పాటు ఆశ్రమ నిర్వాహకురాలు ఎలిజబెత్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: శ్రీ గాయత్రీ సేవా ట్రస్ట్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రపంచ ప్రఖ్యాత జ్యోతిష్య పండితులు బ్రహ్మశ్రీ వేణు స్వామి పుట్టినరోజు సంధర్భంగా మంగళవారం అనిబిసెంట్ ఉన్నత పాఠశాల ఆవరణంలో పట్టణంలోని నిరుపేద దివ్యాంగులకు 25కేజీల బియ్యం ప్యాకెట్‌తో పాటు నిత్యావ సర సరుకులు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా గాయత్రీ సేవాట్రస్ట్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ట్రస్ట్ సభ్యుడు శివానందరెడ్డి మాట్లాడుతూ ప్రముఖ జ్యోతిశులు వేణుస్వామి పుట్టినరోజు సంధర్భంగా దివ్యాంగుల కుటుంబానికి బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు దివ్యాంగులను చిన్న చూపు చూడవద్దని వారికి చేతనైన సహాయం చేయాలని అన్నారు. ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, చలపతిలు మాట్లాడుతూ కుల,మతాలకు అతీతంగా అందచేసి మానవత్వం చాటుకున్న ట్రస్ట్ సభ్యులకు ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుబ్బయ్య, నారాయణ, సృజన్ కంప్యూటర్ సునీల్ దివ్యాంగులు పాల్గొన్నారు.

నేడు ఎన్టీఆర్ వర్ధంతిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ నియోజకవర్గంలోని టీడీపీ అన్ని మండలాల అధ్యక్షులతో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి తనయుడు యువ నాయకుడు రితీష్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన ఎన్టీరామారావు వర్ధంతి సందర్భంగా బుధవారం ఉదయం 9.30 గంటలకు చెన్నంపల్లెలోని ఆర్ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగు కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అభిమానులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.మల్లికార్జునరెడ్డి, టీవీఎస్ రవికుమార్‌రెడ్డి, వెంగల్‌రెడ్డి, కెవి సుబ్బారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ పాల్గొన్నారు.

నది జలాల బోర్డు కర్నూలులో ఏర్పాటుచేయాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నది జలాల బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం నదీ జలాల విశయంలో తెలంగాణ ఆంధ్రప్రదేష్‌కు ఒక బోర్డును ఏర్పాటుచేసిందన్నారు. కృష్ణా, గోదావరి, పెన్నా ఆంధ్రప్రదేష్ తెలంగాణకు సంబంధించినది అని గుర్తుచేశారు. శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం కృష్ణానది యాజమాన్యం బోర్డును ఏర్పాటుచేసిందన్నారు. గాలేరు నగరి, హంద్రీనీవా, శ్రీశైలం, ఎస్ఆర్‌బీసీకు సంబంధించిన శ్రీశైలం బోర్డును ఏర్పాటుచేసిందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు కింద 18లక్షల ఎకరాలు సాగు చేస్తున్నారన్నారు. కృష్ణా యాజమాన్యం బోర్డు కర్నూలులో ఏర్పాటుచేయకుండా విశాఖపట్నంలో ఏర్పాటుచేయాలని నిర్ణయాన్ని మార్చుకోవాలని, ఆ మేరకు ప్రభుత్వానికి ఒక లేఖ పంపుతున్నట్లు తెలిపారు. కృష్ణా యాజమాన్యం బోర్డును కర్నూలులోనే ఏర్పాటుచేయాలని రైతులు సైతం ఉద్యమాలకు సమాయత్తం అవుతున్నారని అందుకు రైతులందరు మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, ఘంటశాల వెంకటేశ్వర్లు, అమీర్‌బాష, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం: టీడీపీ

విశాలాంధ్ర - మైలవరం : రాష్ట్ర అభివృద్ధి టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబుతోనే సాధ్యపడు తుందని జమ్మల మడుగు టీడీపీ ఇంచార్జి భూపేష్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం మండల పరిధిలోని దన్నవాడ గ్రామంలో రాష్ట్రానికి ఇదేఖర్మ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు భూపేష్ రెడ్డి, రమణ రెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ బాల వెంకట గోవింద్ యాదవ్ విలేఖరులతో మాట్లాడుతు రాష్ట్రములో అవినీతి పాలన కొనసాగుతుందని, అప్పులు పెరుగుతున్న అభివృద్ధి శూన్యం అని ఏద్దేవా చేశారు. రాష్ట్ర అభివృద్ధి కావాలంటే చంద్రబాబు సీఎం కావాలని అన్నారు. జమ్మలమడుగు నియోజక వర్గం లో అభివృద్ధి ఏమాత్రం కనిపిం చడం లేదని ఆరోపణలు చేశారు. భూపేష్ తోనే జమ్మలమడుగు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని కాబట్టి భూపేష్ రెడ్డి ని అధిక మేజరిటీతో గెలిపించాలని టీడీపీ నేతలు బాలవెంకట గోవింద్ యాదవ్, సూర్యాపేద్దిరాజు, పాపిరెడ్డి నియోజకవర్గం ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ నేతలు కొండ య్య యాదవ్, సూర్యాపెద్దిరాజు యాదవ్,వద్దిరాల మాజీ ఎంపిటిసి నరసింహులు యాదవ్,టీడీపీ మండల కన్వీనర్ దన్నవాడ చిన్నపాపిరెడ్డి, ,అంకల్, వేంపలాకు బాలరాజు యాదవ్, నీలికంఠ రెడ్డి, గంగయ్య, వద్దిరాల మాజీ సర్పంచ్ గోవింద్ యాదవ్, భాస్కర్ రెడ్డి, నక్కోనిపల్లె మహేశ్వర రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, రెగడిపల్లె వెంకట నారాయణ రెడ్డి,మొదలైన వారు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి: ఎస్ఐ

విశాలాంధ్ర-అట్లూరు : యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించే విధంగా ఆసక్తి చూపాలని అట్లూరు ఎస్ఐ కెసి రాజు, మండల వైసీపీ నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య పేర్కొన్నారు. మంగళవారం అట్లూరు క్రాస్‌రోడ్డు అబ్బిరెడ్డి స్వామి మఠం వెనుకభాగాన కీ.శే. తప్పెట గంగిరెడ్డి జ్ఞాపకార్థం గత నాలుగు రోజుల నుండి జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌ను శ్రీనివాసులురెడ్డి, గోవర్ధన్, మల్లేష్, విష్ణు, కొండయ్య, ప్రవీణ్‌ల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అట్లూరు ఎస్ఐ కెసి రాజు, వైసీపీ నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్యలు మాట్లాడుతూ యువత విద్యారంగంతో పాటు క్రీడారంగంలోను గ్రామీణ స్థాయి నుండి నైపుణ్యాన్ని సాధించి రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేయాలన్నారు. విజేతలుగా నిలిచిన మొదటి బహుమతి లింగాలకుంట టీమ్ కెప్టెన్‌కు రూ.15166లు, రెండవ బహుమతి అట్లూరు క్రాస్ రోడ్డు ఫ్రెండ్స్ సర్కిల్ కెప్టెన్ మల్లేష్‌కు రూ.10116లను వరికుంట్ల సర్పంచ్ రమణ, ఎస్ఐ కెసి రాజు, పోతిరెడ్డి రెడ్డయ్యల చేతుల మీదుగా బహుమతులను మెమోం టోలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రహారం నరసా రెడ్డి, తప్పెట గంగిరెడ్డి, టైలర్ అయ్యవారయ్య, కాసల నిత్యపూజ య్య, బోవిళ్ల హరిప్రసాద్‌రెడ్డి, బోవిళ్ల లక్ష్మీనరసారెడ్డి, పొత్తపి నరసింహులు, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రుషికేశవ పాల్గొన్నారు.

ఘనంగా ఈశ్వరిదేవి గ్రామోత్సవం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని నర్సన్నపల్లె గ్రామంలో శ్రీ జగన్మాత ఈశ్వరిదేవి అమ్మవారు సంక్రాంతి పండుగ పర్వదినం సంధర్భంగా ఈశ్వరిదేవి గ్రామోత్సవాన్ని గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో సోమవారం అమ్మవారిని ఈశ్వరిదేవి మఠం నుండి మంగళవాయిద్యాలతో వేద పండితుల మధ్య గ్రామ ప్రజలతో కలిసి గ్రామానికి తీసుకువెల్లి అక్కడి నుండి గ్రామాలలో వీధి వీధుల్లో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రజలు అమ్మవారికి మంగళహారతులతో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మంగళవారం అన్నదాన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. అక్కడి నుండి రాత్రికి ఈశ్వరిదేవి మఠంకు మంగళవాయిద్యాలు, బాణాసంచతో వైభవంగా ఈశ్వరిదేవి మఠంకు అమ్మవారి ఆలయానికి తరలిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఫర్మాన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర -రాజంపేట : రాజంపేట నూతన సబ్ కలెక్టర్‌గా ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపెట్టవేస్తానన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. ఎవరైనా భూ అక్రమాలకు పాల్పడితే ఆక్రమిదారులపై ఉక్కు పాదం మోపుతామన్నారు.ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానన్నారు.

రీ సర్వే మాడ్యూల్స్ త్వరితగతిన పూర్తి చేయండి

ఓటరు జాబితాలలో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి: కలెక్టర్ గిరీషా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో జరుగుతున్న రీ సర్వేలో ముటేషన్స్, ఖాతా కరెక్షన్స్, ఈకేవైసీ, ఫీల్డ్ పిఓఎల్ఆర్ తదితర మాడ్యూల్స్ ను గడువులోపు వందశాతం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆర్డీఓలు, తాసిల్దారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి రీ సర్వే, ఫీల్డ్ పిఓఎల్ఆర్, అసైన్మెంట్ ల్యాండ్, స్మశానవాటికలు, బిఎస్ఎన్ఎల్ కు స్థల కేటాయింపు, హౌస్ సైట్స్ జారీ, పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు జాబితా పెండింగ్ సమస్యల పరిష్కారం, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ క్లైయిమ్స్ పరిష్కారం తదితర అంశాలలో ఆర్డీఓలు , తాసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. . జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... 26 గ్రామాలలో మ్యుటేషన్స్, ఖాతా కరెక్షన్స్, క్లరికల్, డిజిటల్ సిగ్నేచర్ తదితర నాలుగు రకాల మాడ్యూల్స్ పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 71 శాతం ఈకేవైసీ పూర్తి చేశారని వందశాతం పూర్తి చేసేలా ఆర్డీవోలు తగు దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలోని 465 గ్రామాలలో 81 గ్రామాలలో మాత్రమే ఫీల్డ్ పిఓఎల్ఆర్ ప్రక్రియను ప్రారంభించారని మిగిలిన అన్ని గ్రామాలలో వెంటనే ప్రారంభించాలన్నారు. ఆయా డివిజన్లో ఎంతెంత అసైన్మెంట్ ల్యాండ్ ఉందన్న వివరాలను వెంటనే జిల్లా సచివాలయానికి పంపించాలని రాజంపేట సబ్ కలెక్టర్, రాయచోటి, మదనపల్లి ఆర్డీవో లను ఆదేశించారు. హౌస్ సైట్స్ జారీకి సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేసి ఈకేవైసీ పూర్తి చేయాలన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు జాబితా పెండింగ్ సమస్యలను జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. అలాగే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ లో పెండింగ్ లో ఉన్న 13,600 సమస్యలను పరిశీలించి 10 రోజుల్లో పూర్తిగా పరిష్కరిం చాలని చెప్పారు. ఉద్యోగుల హాజరు నమోదుకు సంబంధిం చి రాష్ట్ర ప్రభుత్వ ఏపీఎఫ్ఆర్ఎస్- యాప్ ను అందరూ డౌన్లోడ్ చేసుకొని ఎన్రోల్ అయి ప్రతిరోజు హాజరు వేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సత్యనారాయణ, కలెక్టరేట్ ఏవో బాలకృష్ణ, సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్: రాజంపేట నూతన సబ్ కలెక్టర్ గా మంగళవారం ఉదయం విధులలో చేరిన శ్రీ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఐఏఎస్ రాయచోటి కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ను నేడు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. చింటూరు సబ్ కలెక్టర్ గా మరియు చింటూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ గా పనిచేస్తున్న 2020 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన శ్రీ ఫర్మన్ అహ్మద్ ఖాన్ గారిని రాజంపేట సబ్ కలెక్టర్‌గా రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసిన విషయం విధితమే. రాజంపేట నూతన సబ్ కలెక్టర్ గా విధులలో చేరిన ఫర్మన్ అహ్మద్ ఖాన్ కు జిల్లా కలెక్టర్ గిరీష పియస్ శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. రాజంపేట డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ పేర్కొన్నారు.

పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

విశాలాంధ్ర-పీలేరు: పరిసరాల పరిశుభ్రతే లక్ష్యమని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా అన్నారు. మంగళవారం పీలేరులోని కోటపల్లి,,అజంతా మిట్ట,తిరుపతి రోడ్ల యందు పేరుకు పోయిన చెత్త,చేదరాన్ని పంచాయతీ కార్మికుల చేత తొలగించడం జరిగిందని తెలిపారు. పీలేరు పంచాయతీ అభిరుద్దిని చేయడమే తమ లక్షమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ సిబ్బంది,కార్మికులు పాల్గొన్నారు.

సారాయి స్వాధీనం.. ఒకరు అరెస్ట్



విశాలాంధ్ర-పీలేరు : పీలేరు నియోజకవర్గం కెవి.పల్లి మండలం, బురుజుకాడ పల్లి గ్రామము లో దాడులు చేయగా షేక్ నసురుల్ల అను అతను 10 లీటర్ల సారాయి కలిగి ఉండగా అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం అయినదని పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ. వై. గురుప్రసాద్ తెలిపారు.. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్లురాఘువయ్య, యోగా నంద, సిబ్బంది సుధాకర్, సురేష్, లోకేష్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతిని విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర -రైల్వేకోడూరు : పద్మశ్రీ, విశ్వవిఖ్యాత నటరత్న, నవరస నటసార్వభౌమ, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నంద మూరి తారక రామారావు 27వ వర్ధంతిని నేడు 18వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు విజయ వంతం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు పిలుపునిచ్చారు. టిడిపి కార్యాల యం నుండి పెద్ద ఎత్తున ర్యాలీ కొనసాగుతుందన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాల యంలో పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లా డారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఉమ్మడి బోరులో తాగునీరు పట్టుకున్నారని కుటుంబంపై దాడి: పలువురికి గాయాలు

విశాలాంధ్ర -మదనపల్లె: ఉమ్మడి ఉన్న సొంత బోరులో నీరు పట్టుకున్నారని ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురిపై వారి బంధువులు దాడి చేసి గాయపర్చారు. ఈ సంఘటన మదనపల్లె రూరల్లో మంగళవారం జరిగింది. పోలీసులు, బాధితుల కథనం మేరకు మండలంలోని ఆరేసేవడ్డిపల్లెకు చెందిన చలపతి కుమార్తె లక్ష్మి (14) తమ పొలం వద్ద ఉన్న బోరును ఆన్చేసి నీరు పట్టుకుంటుండగా తమ బంధువైన బాలకృష్ణ అడ్డుకుని కొట్టాడన్నారు. దీన్ని ప్రశ్నించేందుకు వెళ్లిన చలపతి (40), అతని భార్య మాధవి (35), మరో కుమార్తె నీలిమా (17), బావమరిది తరుణ్ (18)లపై బాలకృష్ణ అతని కుటుంబ సభ్యులు దాడి చేసి కొట్టారన్నారు. తీవ్రంగా గాయపడిన చలపతి కుటుంబ సభ్యులు మదన పల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వైభవంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల కేంద్రానికి సమీపంలోని చెన్నంశెట్టి పల్లి గ్రామస్తులు సంక్రాంతి పండుగ సందర్భంగా అత్యంత వైభవంగా సంక్రాంతి సంబరాలను మండలా నికి తలమానికంగా ప్రత్యేక ప్రతి ఏడాది నిర్వహిస్తారు. ఎంకెఆర్ జూనియర్ కళాశాల సమీపంలోని కాటమరాయుడు సన్నిధిలో చిట్లాకుప్ప అత్యంత వైభవంగా చెన్నం శెట్టిపల్లి గ్రామస్తులు సంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆర్కెస్ట్రాను ఏర్పాటు చేసి ప్రజలను పాటలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రియతమ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డికి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం చిట్లకుప్పకు నిప్పు అంటించారు. చిట్లకుప్ప చుట్టూ ప్రదర్శనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చిన్నంశెట్టిపల్లి గ్రామస్తులు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జయకుమార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రామసముద్రం: మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జి. జయకుమార్ జన్మ దిన వేడుకలు మంగళ వారం ఘనంగా నిర్వ హించారు స్థానిక దిగువ బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి జయకుమార్ జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా టీడీపీ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో జయ కుమార్ ఒక సైనికుడిలా పనిచేస్తున్నారని కొనియాడారు భవిష్యత్తులో పార్టీలోనూ రాజకీయంగాను పలు పదవులు అలంకరించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో కృష్ణంరాజు యాదవ్ రాజేష్ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి శివశంకర్ డాక్టర్ శివ బీసీ సెల్ నాయకులు వెంకటరమణ మైనార్టీ నాయకుడు వహీద్ యువ నాయకుడు శ్రీకాంత్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ ను కలిసిన బిజెపి నాయకులు

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట సబ్ కలెక్టర్ గా అహ మ్మద్ ఖాన్ మంగళ వారం బాధ్యతలు చేపట్టి న సందర్భంగా మర్యా దపూర్వకంగా భారతీయ జనతా పార్టీ ప్రతినిధి బృందం వారికి పూల మొక్కలతో స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు. ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బి. సుభద్ర. పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు. బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పి సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత గుండ్రెవారి పల్లి

విశాలాంధ్ర-కెవిపల్లి: పీలేరు నియోజకవర్గం కే వీ పల్లి జెడ్.పి. హెచ్. యస్ గ్రౌండ్ లో గత కొన్ని రోజులుగా నిర్వహించిన శ్రీ గర్నిమిట్ట యల్లమ్మ తల్లి మండల స్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ గుండ్రెవారి పల్లి మరియు కమ్మరపల్లి మధ్య ఫైనల్ మ్యాచ్ జరగగా ఈ మ్యాచ్ లో గుండ్రెవారి పల్లి టీమ్ విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల జెడ్పీటీసీ గజ్జల శ్రుతి శీను రెడ్డి గారు విచ్చేసి వారిచే 21,116/- మొదటి బహుమతిని అందజేసారు. రన్నర్స్ కుమ్మర పల్లి టీమ్ కి ఆర్గనైజర్ టీమ్ 10,116/- ను అందచేశారు. గర్నిమిట్ట ఎల్లమ్మ తల్లి గుడి చైర్మెన్ రామ సుబ్బమ్మ, నాయకులు గోరంట్ల పల్లి దినేష్ రెడ్డి,చంద్రగిరి ఎల్లయ్య, వెంకటరమణ రెడ్డి,%ం.ఎ% గౌస్, బావాజీ, ఆర్గనైజర్స్ మహేష్ రెడ్డి, ఆనంద్, బాలాజీ, గోవర్ధన్ రెడ్డి, రమేష్, తరుణ్ రెడ్డి, శశి, నంద తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో మైక్రోవేవ్ పాసివ్ సర్క్యూట్లు



విశాలాంధ్ర- మదనపల్లి: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె కళాశాల నందు ఐదు రోజుల పాటు ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ను “మైక్రోవేవ్ పాసివ్ సర్క్యూట్‌లు, డిజైన్ ఫ్యాబ్రికేషన్ మరియు మెజర్‌మెంట్స్” పై మంగళవారం రోజున ప్రారంభించారు. నుమెరిజిఎన్, పూణే ఫౌండర్ స్వప్నిల్ గౌల్ పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ 5జి టెక్నాలజీ పై అధ్యాపకులకు వివరించారు. 5%+% నెట్‌వర్క్ ద్వారా మొబైల్ వినియోగదారులు వారి పరికరాలకు డేటాను డౌన్‌లోడ్ చేయగల రేటు మరియు వేగం అదికంగా ఉంటుంది అని, దీని ద్వారా సమాచారాన్ని పంపడం మరియు స్వీకరించడం రెండింటి మధ్య వారు అనుభవించే జాప్యం చాలా తక్కువగా ఉంటుంది అని అన్నారు. ఐదు రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందని, అధ్యాపకులు ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్, కోఆర్డినేటర్ శత్రుఘున్ కుమార్, డాక్టర్ సి.ఎం. రాయ్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ కాన్ఫరెన్స్ వర్క్‌షాపునకు డా.మైనుద్దీనుకు ఆహ్వానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాజస్థాన్ రాష్ట్రంలో జరిగే మొదటి నేషనల్ కాన్ఫరెన్స్ వర్క్షాప్ హ్యూమానిటీ రివాల్యూషన్కు ప్రముఖ సంఘ సేవకులు డా.మైనుద్దీన్ కు ఆహ్వానం అందింది. రాజస్థాన్ రాష్ట్రంలోని బికనెర్ జిల్లా రాశ్రహిత్ ఫౌండేషన్ పరహిత్ సేవా సమితి ట్రస్ట్ వారు ప్రపంచమంతటా 200 దేశాల నుంచి భారతదేశం అంతట దాదాపు 780 జిల్లాల నుంచి ఏపీ నుంచి అన్నమయ్య జిల్లాకు చెందిన బ్లడ్ మోటివేటర్ డా.మైనుద్దీన్కు సాదర ఆహ్వానం అందింది. అలాగే మైనుద్దీన్ చేస్తున్న విస్తృతంగా రక్తదానం కార్యక్రమాలు, ఇతర సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు గాను మార్చి 11, 12వ తేదీలలో జరిగే నేషనల్ కాన్ఫరెన్స్కు ఎంపిక చేయడం జరిగిందని ఎక్స్ ఆర్మీ మేవా సింగ్ తెలియజేశారు.

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -రైల్వేకోడూరు: మండలంలోని విపిఆర్ కండ్రిక గ్రామపంచాయతీలోని సున్నపురాళ్ల పల్లికి చెందిన జంగం మల్లి(డ్రైవర్), సూరపురాజుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ దొమ్మరాజు సుబ్రహ్మణ్యంరాజు తల్లి రాజమ్మ, మాధవరంపోడు గ్రామపంచాయతీలోని జ్యోతి నగర్ దళితవాడకు చెందిన జ్యోతి శీను లు అనారోగ్యంతో బాధపడుతూ ఇబ్బందులు పడుతూ అమర హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న బాధితు లను మంగళవారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పరామర్శిం చారు. బాధితులను ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకు న్నారు.బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అమరా వైద్యశాల డాక్టర్లను ఆదేశించారు.వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచి తోట శివసాయి, పందేటివారిపల్లి వైసిపి యువ నాయకులు కొండూరు రమేష్ వర్మ తదితరులు ఎమ్మెల్యే వెంట అనారోగ్య బాధితులను పరామర్శించిన వారిలో ఉన్నారు. ఎమ్మెల్యే పరామర్శించడంతో అనారోగ్య బాధితులు సంతోష పడ్డారు.

వైసీపీతోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-కలికిరి: ముస్లిం మైనార్టీలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని స్థానిక ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం ఎల్లవేళలా ముస్లిం లకు అందుబాటులో ఉందని అభివృద్ధి చేయడం అంటూ ముస్లిమ్స్ కే మొదటి ప్రాధాన్యత కల్పిస్తుందని అందులో భాగంగానే కలికిరి ఎంపీపీ సీటును కూడా ముస్లిం కేటాయించడం దీనికి నిదర్శనం అని తెలియజేశారు. ముస్లిం మైనార్టీని కించపరిచిన టీడీపీ కిషోర్ గతంలో ముస్లిం మైనార్టీల ఓట్లతోనే ఎన్నోసార్లు గెలిపించినందుకే ఉన్నత పదవులు సాధించలేదా ఇది మీరు ఒకసారి గుర్తు చేసుకోవాలని ఎద్దేవా చేశారు. డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ కి ముస్లిం మైనార్టీ చైర్మన్ ఇవ్వడం కూడా ఇందులో భాగమేనని దీనిని ప్రజలు కూడ గమనిస్తున్నారని తెలిపారు.

పదకవిత పితామహుడు జ్ఞాన ప్రదాత అన్నమయ్య

విశాలాంధ్ర -రాజంపేట : జ్ఞాన ప్రధాత శ్రీ తాళ్లపాక అన్నమా చార్యులు అని బీజేపీ పార్లమెంట్ ఇంచార్జి సాయి లోకేష్ పేర్కొన్నా రు. మండల పరిధిలోని తాళ్లపాక గ్రామంలో వెలసిన శ్అన్నమాచార్య ధ్యాన మందిరంలో అన్నమాచార్య సంకీర్తన సేవాసమితి బెంగళూరు వారి ఆధ్వర్యంలో మంగళవారం అన్నమాచార్య సంకీర్తన ఆలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 100 మంది మహిళలచే ఈ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర పొలిటికల్ ఫీడ్ బ్యాక్ కమిటీ సభ్యులు, రాజంపేట పార్లమెంట్ ఇంచార్జి సాయి లోకేష్ పాల్గొని భక్తిశ్రద్ధలతో సంకీర్తనాలాపన గావించారు. ఈ సందర్భంగా సాయిలోకేష్ మాట్లాడుతూ తొలి వాగ్గేయకారుడు, పద కవితా పితామహుడు అయిన అన్న మాచార్యులు తన సంకీర్తనలతో ప్రజలలోని అజ్ఞానాంధకారాలను తొలగించడ మే కాక ఆధ్యాత్మికతకు, భక్తి ప్రవర్తలకు బీజం వేశారని తెలిపారు. తన సంకీర్త నలతో సమాజంలోని అసమానతలను తొలగించేందుకు కృషి చేసిన గొప్ప అభ్యుదయ వాది అని కొనియాడారు. అటువంటి దివ్య పురుషుడిని స్మరించు కుంటూ ప్రతి ఏటా అన్నమయ్య సంకీర్తన సేవాసమితి బెంగళూరు వారి ఆధ్వర్యంలో అన్నమయ్య జన్మస్థలమైన తాళ్లపాకలో సంకీర్తనలాపన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కంబాల శ్రీనివాసులు, సురేష్ రాజు, షబ్బీర్ అహ్మద్ మరియు గ్రామ పెద్దలు అదృష్ట దీపుడు, కొత్తపల్లి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 1 వెంటనే రద్దు చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర-చిట్వేలి : రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 1ని వెంటనే రద్దు చేయాలని జిల్లా రైతు సంఘం నాయకుడు జతిన్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ భావ ప్రకటన అప్రజా స్వామికమైన జీఓ నెంబర్ 1ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బ్రిటీష్ కాలం నాటి1861 జీవోను అమలు చేసి నిరసనలు ధర్నాలు ర్యాలీలు చేయకూడదని జీవోను అమలు చేయడం చాలా అన్యాయం అన్నారు. రైతులకు డ్రిప్ పరికరాలపై 90శాతం వరకు సబ్సిడీ ఇవ్వాలనీ వయో వృద్ధులకు సీనియర్ సిటిజన్స్‌కు వారు ప్రతిదినము వాడే మందులపై కూడా కనీసం 90శాతం వరకు రాయితీ ఇవ్వాలనీ పురుగు మందులు విత్తనాలు ఎరువులపై కూడా ప్రత్యేక రాయితీ ఇవ్వాలనీ అయన డిమాండ్ చేశారు.

108 వాహనాలను తనిఖీ చేసిన ఓఈ

విశాలాంధ్ర -మదనపల్లి : మదనపల్లి 108 వాహనాలను మంగళవారం ఓఈ(ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్) చలపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వాహనాలలో ఉన్న సాంకేతిక సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మదనపల్లి జిల్లా ఆస్పత్రి నుంచి తిరుపతికి అధిక సంఖ్యలో రిఫరల్ కేసులు వస్తున్నాడంతో దానిపై ఉన్నతాధికార దృష్టికి సమస్యలు తీసుకెళ్తారని హామీ ఇచ్చారు. వాహనాలకు టైర్లు అరిగిపోవడం వల్ల ప్రయాణం ప్రమాదకరంగా ఉంటుందని పోయే దృష్టికి సిబ్బంది సమస్యలు తీసుకువచ్చారు. 108 వాహనాలకు వస్తున్న ఫోన్ నెంబర్లను పరిశీలించారు.

నందలూరు రైల్వే లోని క్రూ కంట్రోల్ తరలించొద్దు

ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి వినతి

విశాలాంధ్ర - రాజంపేట/ నందలూరు: నందలూరు రైల్వే కేంద్రంలోని గ్రూప్ కంట్రోల్ తరలించవద్దని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది. మంగళవారం బోయినపల్లిలోని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి స్వగృహంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి అద్వర్యంలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబు సూర్యనారాయణ జిల్లా వక్ఫ్ బోర్డ్ కార్యదర్శి సయ్యద్ అమీర్ ఆధ్వర్యంలో కలవడం జరిగింది. నందలూరులోని రైల్వేక్రూ కేంద్రాన్ని ఎర్రగుంట్లకు తరలించవద్దని తద్వారా నందలూర్ రైల్వే కేంద్రం నిర్మానుష్యంగా మారిపోతుందని పేర్కొన్నారు. ఇప్పటికే లోకో షెడ్ మూతపడడంతో ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాదిమంది నష్టపోయారన్నా రు. ప్రస్తుతం బ్రిటీష్ పరిపాలన నుండి నందలూరు రైల్వే కేంద్రానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని అలాంటి రైల్వే కేంద్రంలో కంట్రోల్ కేంద్రాన్ని తరలించడం దారుణం అన్నారు. కరోనా ముందు ఉన్న అన్ని రైళ్ళను నిలుపుదల చేయాలని,నందలూరు రాజంపేట రైల్వే స్టేషన్లో జయంతి జనతా మెయిల్ ఎక్స్‌ప్రెస్ దాదర్ వెంకటాద్రి రాయలసీమ సూపర్ ఫాస్ట్ మిగిలిన అని రైళ్లను ఆపాలని కోరారు.స్పందించిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వెంటనే రైల్వే జనరల్ మేనేజర్ తో ఫోన్లో మాట్లాడారు నందలూరులోని గ్రూప్ కేంద్రాన్ని ఇతర ప్రాంతాన్ని తరలించడం తగదని ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని సూచించారు. ఇప్పటికే నం దలూరు అన్ని రకాలుగా నష్టపోయిందని ఇలాంటి తరుణంలో చాలా కాలంగా ఉన్న క్రూ కేంద్రాన్ని తరలించడం ఎంతవరకు సబబ న్నారు. ప్రజల ఆకాంక్ష విజ్ఞప్తి మేరకు కేంద్రాన్ని తరలించవద్దన్నారు. ఢిల్లీకి వెళ్లి రైల్వే మంత్రితో పాటు బోర్డు చైర్మన్ ను కలుస్తామని రైల్లు ఆపుదలకు కూడా కృషి చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందలూరు కో ఆప్షన్ సభ్యులు కలిమ్ వైకాపా నాయకులు హిమగిరి .మన్సూర్ . తుమ్మల శ్రీధర్ పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చిన్నమండెం మండల కస్పాలో మంగళ వారం సంక్రాంతి సంబ రాలలో భాగంగా టీడీపీ నియోజకవర్గ నాయకులు, టీటీడీ మాజీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్బాబు స్పాన్సర్ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమ తులను అందజేశారు. మొదటి బహుమతి చిన్నమండెం టౌన్ రూ.25 వేలు, రెండో బహుమతి చిన్నమండెం బలిజపల్లె రూ. 12,500లను ప్రసాద్బాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు తౌహీదా ఖాన్, జిల్లా తెలుగు యువత రాంప్రసాద్నయుడు, బాలచంద్రయాదవ్, శంకర, వెంకటశివ, వెంకటరమణ షాబుద్దీన్, తాజుద్దీన్, సైఫుల్లాఖాన్, వాజిద్ ఖాన్, తంజీర్, నాజీర్, షాదిక్, ఫారుక్, ముజావుద్దీన్, జబీవుల్లా, జయశంకర్, ఆఫ్జల్, బర్కత్, నాజీమ్, సాదిక్, ఫయాజ్, జిల్లా టీడీపీ మైనార్టీనాయకుడు మయానా ఇర్షాదఖాన్, మన్నేరు. రామాంజనేయు లు, బడిశెట్టి రవి,ముని, క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు. అలాగే అభిమానుల నడుమ సుగవాసి ప్రసాద్ బాబుకు ముందస్తు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు.

బండలాగుడు పోటీలలో రాముడు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి మునిసిపల్ పరిధిలోని పాతరాయచోటిలో సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహిం చిన బండలాగుడు పోటీలలో రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు మండిపల్లి రాంప్రసా ద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయనకు స్థానిక నాయకుల నుండి. ఘనస్వాగతం పలికారు. దుశ్శాలువా వేసి గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం . బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఆసక్తిగా పోటీలను, రాంప్రసాదొడ్డి తిలకించారు. పెద్ద ఎత్తున స్థానికులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి శూన్యం: టీడీపీ

విశాలాంధ్ర- రామాపురం : గ్రామాల్లో అభివృద్ధి శూన్య మని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని రాచపల్లి పంచాయతీలోని గంగనేరు నాయనవారిపల్లి పోలిమేరపల్లి గ్రామాలలో మంగళవారం సాయంత్రం ఇదేమి కర్మ అని కార్యక్రమా న్ని రాచపల్లె గ్రామం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఇదేమి కర్మ కార్యక్రమంలో భాగంగా గంగ నేరులో ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం. నాయునివారి పల్లి. పొలిమేర పల్లె గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అనుసరిస్తున్న పథకాలపై ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరించారు. గ్రామాలలో ఆయనకు ప్రజలు బ్రహ్మారథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో ఏమాత్రం అభివృద్ధి జరగలేదని కేవలం పబ్లిసిటీ మాత్రమే వైసీపీ ప్రభుత్వం చేస్తుందన్నారు.

చెక్కును అందజేసిన పంజం సౌజన్యరెడ్డి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండలం కె.బుడు గుంటపల్లి గ్రామ పంచాయతీ పరిధి లోని అయ్యవారి పల్లి హరిజనవాడలో ఘనంగా నిర్వహించే గొబ్బెమ్మ పండుగకు ఆర్థిక సహాయం అందించి సహకరించాలని మహిళా నాయకురాలు ఇసుకపాటి లక్ష్మీనారాయణ మ్మ ఆధ్వర్యంలో కోరగా తోటి మహిళల సమక్షంలో అనంతరాజుపేట చెందిన వైసిపి స్టేట్ లీడర్ పంజం సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో తల్లి పంజం సౌజన్యరెడ్డి 10,000 రూపాయలు చెక్కు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. పదివేల రూపాయలు చెక్కు అందించిన సందీప్ కుటుంబానికి దళిత మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ అయ్యవారిపల్లి దళితవాడలో మా తాత రాములువారి గుడి కట్టించారు. కనుక దళితువాడను మరిచి పోము, అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.